సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

సంపుటి : 02 | సంచిక : 167 | బుధవారం, 12 నవంబర్ 2025



# అందెశ్రీకి కన్నీటి వీడ్కోలు

- అంత్యక్రియలకు హాజరైన సీఎం
- పాడె మోసిన రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మన చౌరాస్తా :** ప్రకృతి కవి, రచయిత అందెశ్రీ అంత్యక్రియలు మంగళవారం ముగిశాయి. ప్రభుత్వ అధికారిక లాంఛనాల నడుమ ఘట్కేసర్‌లోని ఎన్ఎఫ్‌సీ నగర్‌లో అశ్రు నయనాల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. పోలీసులు మూడుసార్లు గాల్లోకి కాల్పులు జరిపిన తర్వాత అంతిమ సంస్కారాలు నిర్వహించారు. అంతకుముందు లాలాపేటలోని అందెశ్రీ నివాసం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్ కేసర్ వరకు అంతిమయాత్ర నిర్వహించారు. అంతమయాత్రలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, మాజీ ఎంపీలు వీ.హనుమంతరావు, సర్వే సత్యనారాయణ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క పాల్గొన్నారు. అందెశ్రీ భౌతికకాయానికి నివాళులు అర్పించారు.






# క్రీడలతో ఆరోగ్యం

- కలెక్టర్ రిజ్వాన్ బాషా



2 లో

SRIRAMA TRANSPORT
TRUSTED GOODS CARRIER - ON TIME, EVERY TIME
Kemidi Ramesh
9849146698
OUR SERVICES
All Goods Vehicle
Mini Goods Carrier
24x7 Transport Service
House Shifting, Packers & Movers



# క్రీడలతో మానసికోల్లాసం

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ, మన చౌరాస్తా :** క్రీడలతో ఆరోగ్యంతో పాటు మానసికోల్లాసం చేకూరుతుందని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్నారు. మంగళవారం స్టేషన్‌ఘన్‌పూర్ మహాత్మా జ్యోతిబా పూలే, కరుణాపురం బాలుర కళాశాల, రఘునాథ్ పల్లి బాలికల పాఠశాలలో గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ 2025 నిర్వహించారు. ఈ పోటీలను కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలని, ఆటలు, క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కలిగించి వారి లక్ష్యాలను చేరువడంలో మానసిక స్థితిని మెరుగుపరుస్తాయని తెలిపారు. విద్యార్థులందరూ ప్రస్తుత సమాజంలో ఏఐ సాంకేతికత ఉపయోగం పెరుగుతున్నందున అందరూ ఆ దిశగా అడుగులు వేయాలని పేర్కొన్నారు. అంతర్జాతీయ క్రీడాకారుల జీవిత సత్యాలను వీక్షించి వారి నుంచి ప్రేరణ పొందేలా చూడాలని పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ కి సూచించారు. మూడు రోజులు జరగనున్న ఈ పోటీల్లో ప్రతి పాఠశాల కళాశాల నుంచి 35 మంది పాల్గొననున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాల మహాత్మ జ్యోతిబా పూలే ప్రాంతీయ సమన్వయకర్త రాజ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి కొమురయ్య, ప్రిన్సిపాల్ పీఈటీలు పాల్గొన్నారు.







# కళ్యాణ్‌కు మ్యాజిక్ స్టార్ అవార్డు

**వరంగల్, మన చౌరాస్తా :** ఆంధ్రప్రదేశ్ మెజీషియన్స్ అసోసియేషన్ (ఏపీఎంఎ) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రాజంపేటలో ఆదివారం జరిగిన 41వ మేజిక్ ఫెస్టివల్ 'మాయాలోకం'లో వరంగల్ కు చెందిన ప్రముఖ మెజీషియన్, నేషనల్ అవార్డు విజేత శ్రీరాం కళ్యాణ్ 'మ్యాజిక్ స్టార్' అవార్డుతో పాటు రూ.5,000 నగదు రివార్డును అందుకున్నారు. ఇంద్రజాల రంగంలో విశిష్ట సేవలందిస్తున్న వారికి ప్రముఖ మెజీషియన్ డా. బోస్ ప్రతి యేటా ప్రదానం చేసే ప్రతిష్టాత్మక 'మ్యాజిక్ స్టార్' అవార్డుకు ఈ సంవత్సరం కళ్యాణ్ ను ఎంపిక చేసారు. ఈ కార్యక్రమంలో ఆయనను గజమాలతో ఘనంగా సత్కరించి, అవార్డును, నగదును ప్రదానం చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ బోస్ మాట్లాడుతూ ఇప్పటినుంచి ఆయనను 'మ్యాజిక్ స్టార్ కళ్యాణ్'గా పిలవాలని సూచించారు. అవార్డు స్వీకర్త శ్రీరాం కళ్యాణ్ మాట్లాడుతూ ఈ అవార్డుకు తనను ఎంపిక చేసిన డా. బోస్ కు కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జె.వి.ఆర్, యు.పి. రాయుడు, డా.ఆర్యల్, డా.రమ్యశ్రీ, రఘుబాబు, విజయభాస్కర్ రెడ్డి, సృజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అబుల్ కలాం ఆజాద్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

- అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్
- మైనార్టీ కళాశాలలో ఘనంగా విద్యా దినోత్సవం



**జనగామ, మన చౌరాస్తా :** భారతదేశ మొదటి విద్యా శాఖ మంత్రి అబుల్ కలాం ను ఆదర్శంగా తీసుకోవాలని జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో మైనార్టీ సంక్షేమ దినోత్సవం దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ పి. అనిల్ బాబు అధ్యక్షుడు వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అబుల్ కలాం సూచించిన సమ్మిళిత విద్య సమాజంలో అందరికీ అందలని ఆయన ఆకాంక్షించారు. మైనార్టీలు తమ సంక్షేమ ఫలాలను అందిపుచ్చుకోవడం కోసం విద్యా ప్రాధాన్యతను గుర్తించాలన్నారు. అక్షరాస్యత శాతం పెరిగినప్పుడే సమాజంలో అసమానతలు తగ్గుతాయని ఆ దిశగా ప్రతి ఒక్కరు అబుల్ కలాం ఆదర్శంగా తీసుకొని ఆయన సూచించిన మార్గంలో ప్రయాణించాలని కోరారు. ఉత్తమ



ఉపాధ్యాయులను సన్మానించారు కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి డాక్టర్ కుమార్ బి. విక్రమ్ కుమార్ కళాశాల అధ్యాపకులు, మైనారిటీ నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఆట పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు.





# అబుల్ కలాం ఆజాద్‌కు ఘన నివాళి

**హనుమకొండ, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జాతీయ విద్యా దినోత్సవం, స్వాతంత్ర్య సమర యోధుడు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి రోజైన నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవాన్ని ప్రతి ఏటా నిర్వహిస్తారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రి అయిన మౌలానా అబుల్ కలామ్ దేశంలో విద్యాభివృద్ధికి బాటలు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కె.ఏ. గౌస్ హైదర్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.



### వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో...

మైనారిటీ సంక్షేమ దినోత్సవం, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా కలెక్టరేట్ లో మంగళవారం జిల్లా డాక్టర్ సత్య శారద మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్, డిప్యూటి ట్రైనీ కలెక్టర్ రవితేజ, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఇంచార్జి జయరాజ్, డీపీఆర్వో తిరుమల విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

### జనగామ కలెక్టరేట్‌లో...

జనగామ కలెక్టరేట్ లో నిర్వహించిన అబుల్ కలాం జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, బన్ షాలోం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలాం చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.




# టీబీ బాధితులకు న్యూట్రిషన్ కిట్లు

**హనుమకొండ, మన చౌరాస్తా :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం టీబీ (క్షయ) వ్యాధిగ్రస్తులకు ఉచితంగా న్యూట్రిషన్ కిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు స్వయంగా కిట్లను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ డా. పి. విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ "ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్" లో భాగంగా హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ తరఫున 30 మంది టిబి బాధితులకు ఉచిత న్యూట్రిషన్ కిట్లు (పౌష్టికాహార పదార్థాలు, కోడిగుడ్లు, నిత్యావసర సరుకులు) అందజేసినట్లు తెలిపారు. జులై నెల నుండి ఆరు నెలల పాటు ప్రతి నెలా 30 మందికి ఇలాంటి న్యూట్రిషన్ కిట్లు పంపిణీ కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో బొమ్మినేని పాపిరెడ్డి (కోశాధికారి), ఈ.వి. శ్రీనివాస్ రావు (రాష్ట్ర పాలకవర్గ సభ్యులు), జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, బిళ్ళ రమణారెడ్డి, జిల్లా టిబి నివారణాధికారి శ్రీమతి కె. హిమబిందు, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లించాలని నిరసన

**హనుమకొండ, మన చౌరాస్తా :** 2024 మార్చి తరువాత రిటైరైన పెన్షనర్లకు పెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని, ఈ హెచ్ఎస్ వైద్య విధి విధానాలు రూపొందించి కార్పోరేట్, ప్రైవేటు హాస్పిటల్స్ లలో గరిష్టంగా రూ.10 లక్షల వరకు ఉచిత, నాణ్యమైన వైద్యం అందించాలని తెలంగాణా ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డు పర్సన్స్ అసోసియేషన్ (టాప్రా ) హనుమకొండ జిల్లా అధ్యక్షులు తూపురాణి సీతారాం డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర కమిటీ మంగళవారం ఉదయం కలెక్టర్ కార్యాలయాల ముందు ఒక రోజు నిరసన చేపట్టాలనే పిలుపు మేరకు హనుమకొండ కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణా ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డు పర్సన్స్ అసోసియేషన్ నిరసన చేపట్టింది. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు, కార్మికులను పట్టించుకోక పోవడం వల్ల అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించి గుణపాఠం చెప్పారని అన్నారు. మ్యానిఫెస్టోలో చెప్పిన అంశాలను తీర్చడానికి రేవంత్ రెడ్డి ప్రయత్నించాలని అన్నారు.

ఈ నిరసనలో ప్రధాన కార్యదర్శి శ్రీ నారాయణగిరి వీరన్న, జిల్లా గౌరవాధ్యక్షులు పెండ్యాల బ్రహ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు ఆకునూరు విద్యాదేవి, జిల్లా కార్యదర్శులు ఆర్తి సంపత్ కుమార్, కె శంకర్ రావు, శ్రీధర్ బాబు, పరికిపండ్ల వేణు, మాడిశెట్టి శేఖర్, సదాశివరెడ్డి, యూనిట్ ప్రధాన బాధ్యులు ఎర్రగట్టు స్వామి, ఎండీ జె రహమాన్, ఇంకా ఇతర పెన్షనర్లు పాల్గొన్నారు.

# జాతీయ సాహస శిబిరానికి లక్ష్మణ్

**హనుమకొండ, మన చౌరాస్తా :** కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, ఎన్ఎస్ఎస్ నాలుగవ యూనిట్ వాలంటీర్ లక్మణ్, హిమాచల్ ప్రదేశ్ లోని ధర్మశాలలో జరగనున్న జాతీయ సాహస శిబిరంలో పాల్గొనడానికి ఎంపికైన సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అభినందిందచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ అద్భుతమైన విజయం మా యూనిట్, కళాశాలకు గర్వకారణం అని, ఇటువంటి సాహస శిబిరాల్లో పాల్గొనుటకు జరిగే ఎంపిక వాలంటీర్ల అంకితభావం, క్రమశిక్షణ ఎన్ఎస్ఎస్ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనడాన్ని ప్రతిబింబిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ నాలుగవ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అజ్మీరా రమేష్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎండీ రహమాన్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.





# పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టాలి

### జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** భారత పార్లమెంటుకు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు అన్నారు. మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో ఈనెల 26న ఢిల్లీలో జరిగే రాజ్యాంగ హక్కుల సాధన సభ కరపత్రాన్ని జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు జోడుమంతల వెంకటస్వామి ,హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆరే కిషోర్ తో కలిసి మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవేట్ రంగంలో రిజర్వేషన్ల చట్టం తీసుక వస్తే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. జాతీయస్థాయిలో మాల, మహర్ అనుబంధ కులాల సర్వతో ముఖ్యా అభివృద్ధికి ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను పునః సమీక్షించాలన్నారు. ఎస్సీల రిజర్వేషన్ శాతాన్ని 15 నుండి 20 శాతానికి పెంచాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెట్టాన్ని పగటిబందిగా అమలు చేయాలన్నారు తదితర డిమాండ్లతో ఏర్పాటు చేసే సభ కోసం పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్ధమల్ల రాజమౌళి, జాల శ్రీనివాస్, చిట్కూరి రామచంద్రం, మజ్జిగ సంపత్, సిద్ధమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ శిబిరం

**పాలకుర్తి, మన చౌరాస్తా :** బొమ్మకల్లు గ్రామం నెహ్రూతండాలో జరుగుతున్న గాలికుంటు టీకాల శిబిరాన్ని మంగళవారం జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ సందర్శించినారు. ఆయన మాట్లాడుతూ.. మండలంలోని పశువులకు అన్నిటికీ టీకాలు వేయాలని సూచిస్తూ, అదేవిధంగా రైతులు ప్రతి ఒక్కరు కూడా టీకాలు వేయించుకొని ఉత్తమ పశువులకు గాలికుంటు వ్యాధి నుండి కాపాడుకోవాలన్నారు. వ్యాధి సోకడం వల్ల వచ్చే ఇబ్బందులను రైతులకు వివరించారు. డాక్టర్ బి. రాజశేఖర్ పశువైద్యాధికారి, సంధ్య, జాటోతు నెహ్రూ నాయక్, దేవ , బానోతు బో జ్య , సోమని, రవి తదితరులు పాల్గొన్నారు.






# బ్యాడ్ గర్ల్ చూడొచ్చు..

## శోభిత ఇంట్రెస్టింగ్ కామెంట్

ఇండస్ట్రీలో వివాదాస్పదమైన సినిమాలు చాలానే ఉన్నాయి. బ్యాడ్ గర్ల్ చిత్రంపై అక్కినేని కోడలు శోభితా ప్రశంసలు కురిపించింది. ప్రస్తుతం ఈ న్యూస్ నెట్టింట వైరల్ గా మారింది. అక్కినేని కోడలిని అంతగా మెప్పించిన సినిమా ఏది అంటే.. బ్యాడ్ గర్ల్ అంజలి శివరామన్ ప్రధాన పాత్రలో వర్ష భరత్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం బ్యాడ్ గర్ల్. వెట్రిమారన్, అనురాగ్ కశ్యప్ నిర్మించిన ఈ సినిమా టీజర్ రిలీజ్ అయినప్పటి నుంచే వివాదాలను ఎదుర్కొంటుంది. ఒక బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన అమ్మాయి.. తన యుక్త వయస్సులని లైంగిక కోరికల గురించి చెప్పడం, వాటిని తీర్చుకోవడానికి తహతహలాడడం లాంటివి చూపించడంతో బ్రాహ్మణ సంఘాలు మండిపడ్డాయి. ఈ సినిమాను బ్యాన్ చేయాలనీ డిమాండ్ చేశాయి. ఇక బ్యాడ్ గర్ల్ సినిమా సెప్టెంబర్ లో రిలీజ్ అయ్యి మిక్స్డ్ టాక్ ను అందుకుంది. వివాదం వలన ఎక్కువ పేరు తెచ్చుకోలేకపోయిన ఈ సినిమా ఈ నెల నుంచే జియో హాట్ స్టార్ లో స్ట్రీమ్రింగ్ అవుతుంది. సినిమా బావున్నా కూడా వివాదం అవుతుందేమో అన్న భయంతో ఎవరు కూడా ఈ చిత్రంపై స్పందించలేదు. తాజాగా అక్కినేని కోడలు శోభితా మాత్రం బ్యాడ్ గర్ల్ చిత్రం తనకు బాగా నచ్చిందని పోస్ట్ పెట్టింది. 'బ్యాడ్ గర్ల్.. నన్ను నవ్వించింది.. కన్నీళ్లు పెట్టించింది. మంచి సినిమా చూసిన అనుభూతిని అందించింది. అందరూ చూడాల్సిన సినిమా.. ముఖ్యంగా అమ్మాయిలకు ఈ చిత్రాన్ని నేను సిఫార్సు చేస్తున్నాను. ఇది మనకోసం.. వర్ష భరత్ మరియు అంజలి శివరామన్ ను అభినందించాలి' అంటూ చెప్పుకొచ్చింది. దీంతో ఒక్కసారిగా ఈ సినిమాపై ఎక్కడలేని హైప్ వచ్చేసింది. మరి అక్కినేని కోడలి పోస్ట్ వలన ఈ సినిమా రాత మారుతుందేమో చూడాలి.